ప్రజాశక్తి

శుక్రవారం 22 మార్చి 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు, రైతు సంఘాల నేతలు ఎం.హరిబాబు, శివనాగేంద్రం, రంగారావు, నారాయణరావు, ప్రసాద్ తదితరులు

ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

- ★కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు
- ★జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్‌కు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఆర్‌బికెల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో రెండు నెలలుగా నగదు జమకాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం విక్రయించిన రైతులకు నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎపి కౌలు రైతు, ఎపి రైతు సంఘాల ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో జిల్లా మేనేజర్ సతీష్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, కౌలు రైతులకు రూ.314 కోట్ల మేర ధాన్యం బకాయిలు రావాల్సి ఉందన్నారు. ధాన్యం విక్రయించినా నగదు అందక కుప్ప నూర్పిళ్లు, ట్రాక్టర్ కిరాయిలకు, వ్యవసాయ కార్మికులకు కూలి చెల్లింపులకు, రెండో పంటగా వేసిన అపరాల సాగు పెట్టుబడులకు అప్పులు చేయాల్సి వస్తోందని, అప్పుడ కోసం కూడా రైతులు తిప్పలు పడాల్సి వస్తోందని అన్నారు. ధాన్యం బకాయిలతో పాటు రవాణా, కాటా, కూలీ ఛార్జీలను కౌలు రైతులు, రైతుల ఖాతాల్లో జమచేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఎపి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శివనాగేంద్రం, పంచకర్ల రంగారావు, సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.రామాంజనేయప్రసాద్, రైతులు రాజులపాటి రామచంద్రరావు, వీరంకి వెంకటేశ్వరరావు, కొల్లూరి రామారావు, అన్నే సుబ్బారావు, వై.జోజి తదితరులు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

రెండు రోజుల్లో జమ : జిల్లా మేనేజర్ సతీష్

పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీష్ స్పందిస్తూ జనవరి 19వ తేదీ వరకు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు జమైందని, ఆ తర్వాత విక్రయించిన ధాన్యం బకాయిలను రెండు మూడు రోజుల్లోనే సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

రగడ

- ఇటు పెనమలూరులో, అటు పశ్చిమలో
- టిడిపి అధిష్టానం వైఖరిపై బోడే ఆవేదన
- పోటీ ఖాయమని హెచ్చరిక
- పవన్‌పై పోతిన ఆగ్రహం
- రెబల్‌గా బరిలోకి ?

ప్రజాశక్తి - కంకిపాడు, వన్‌టౌన్ : టికెట్లపై రగడ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇటు కృష్ణాజిల్లా పెనమలూరు సీటుపై టిడిపి నేత, మాజీ ఎంఎల్ఎ బోడే ప్రసాద్, అటు ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ జనసేన ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తమ తమ పార్టీల అధినేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా నియోజకవర్గాల సీట్లు తమకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. పెనమలూరు మండలం పోరంకిలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎంఎల్ఎ బోడే ప్రసాద్ తన పట్ల పార్టీ అధిష్టానం వ్యవహరిస్తున్న వైఖరిపై తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయం నుండి తనకు ఫోన్ కాల్ వచ్చిందని, ఈసారి తనకు సీటు ఇవ్వలేకపోతున్నట్లు చెప్పారని ఆవేదన చెందారు. ఈ వార్త తన గుండెను ఎంతో పిండేసినట్లయిందన్నారు. తనకు గన్నవరం, గుడివాడ ఎంఎల్ఎలు వల్లభనేని వంశీ, కొడాలి నానితో సంబంధాలు ఉన్నాయని గిట్టని వారు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ వారితో తనకు ఎటువంటి సంబంధంలేదని, తన పిల్లలపై ప్రమాణం చేస్తానని అన్నారు. "నేను ప్రజలకు ఒకటే చెప్పా... ఈ ఐదేళ్లు ఓడిపోయినా కానీ ఏ పని ఉన్నా పని చేయించుకోండని చెప్పా, చివరికి కరోనా సమయంలో అధికారంలో ఉన్న వారు ఇంట్లో కూర్చుంటే... నేను మాత్రం నా సొంత డబ్బులతో ఎంతో చేశా.. ఏడాదికి కోటి రూపాయల వరకు ఖర్చు చేశా, స్థానిక ఎన్నికల్లో కోటీ రూపాయల వరకు ఖర్చు పెట్టా, లోకేష్ పాదయాత్రలో కూడా ఎంత ఖర్చు పెట్టానో అందరికీ తెలుసు, చంద్రబాబు ఆదేశించిన ఏ కార్యక్రమమైనా దిగ్విజయంగా పూర్తి చేశాము" అని బోడే పేర్కొన్నారు. "ఒక్కటే అడుగుతున్నా... నేను ఏం తప్పు చేశాను, సర్వేల్లో నా పేరు రాలేదా...80 శాతం వరకు నాకే పాజిటివ్‌గా ఉంది... అలాంటప్పుడు ప్రజల దగ్గర నుండి అభిప్రాయం ఎందుకు తీసుకున్నారు, పలు సర్వేల్లో కూడా 80 శాతం నాకు అనుకూలంగా వచ్చింది, కానీ టికెట్ ఇవ్వలేమని చెప్పిన మాట నా గుండెను కలచివేసింది, నేను కుటుంబ సభ్యులకు కూడా దూరంగా వుండి పార్టీ కోసం పని చేశా, ముందు పార్టీ...ఆ తర్వాతే ఏదైనా అని అనుకున్నా...





ఇప్పటి వరకు కూడా కొన్ని కోట్ల రూపాయిలు ఖర్చు చేశా, నేను ఇప్పటికీ చంద్రబాబు భక్తుడ్ని, చంద్రబాబు కుటుంబ సభ్యులు మాత్రమే ఇక్కడ నిలబడితే నేనే గెలిపిస్తా, కాదని బయటి వారికి ఇస్తే సహించేది లేదు.." అని పేర్కొన్నారు. బయట వాడిని ఇక్కడ పెడితే తాను సహించబోనని, తన కార్యకర్తలు కూడా సహించరని, కార్యకర్తలు చాలా ఆవేశంలో ఉన్నారని అన్నారు. తనపై అధికార పార్టీ వారు తాను చేయని నేరాలకు 16 కేసులు పెట్టారన్నారు. తాను ఇలాంటి కేసులకు భయపడలేదని, కానీ ఈ రోజు తనకు టికెట్ ఇవ్వలేమని చెప్పడం బాధ కలిగించిందన్నారు. కార్యకర్తలు తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానన్నారు. తాను పార్టీ కూడా మారనని, తనకు టిడిపి టికెట్ ఇవ్వకున్నా సరే బరిలో ఉంటానని, చంద్రబాబుకు ఇక్కడ గెలిచి గిఫ్ట్‌గా ఇస్తానని అన్నారు. కార్యకర్తలు ఆవేశపడొద్దని, అది మంచిది కాదని, ఆలోచనతో ముందుకు వెళ్దామని అన్నారు. వైసిపిలో కూడా తనను ప్రేమించే వారు ఉన్నారన్నారు. తన ఎదుగుదల ఇష్టం లేక సొంత పార్టీ వారే గోతులు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సీటు పంచాయతీ గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వద్దకు చేరింది. పశ్చిమ సీటు జనసేనకే ఇవ్వాలని పోతిన మహేష్ కోరగా, టికెట్ ఇచ్చేది లేదని పవన్ తేల్చేశారు. పొత్తులో భాగంగా త్యాగం చేయాల్సిందేనన్నారు. పార్టీ కోసం కష్టపడిన తనకు న్యాయం చేయాలని మహేష్ పట్టుబడుతున్నారు. పవన్ కుదరదని చెప్పడంతో రెబల్‌గా బరిలోకి దిగాలని పోతిన నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని పవన్‌కు పోతిన స్పష్టం చేసినట్టు తెలిసింది.

మహేష్‌కు ఇవ్వాలని జనసైనికుల పూజలు

పశ్చిమ సీటును జనసేనకు కేటాయించి పోతిన వెంకట మహేష్‌కు టికెట్ ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళలు గురువారం మొక్కులు తీర్చుకున్నారు. సర్వ మత దేవతలకు మొక్కుకున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ మహేష్‌కు అన్యాయం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు ఆలయాల్లో వందల కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. మహేష్‌కు సీటిస్తే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఎన్నికల సంఘం కొరడా

- 9 మంది వాలంటీర్ల తొలగింపు
- పిఎసిఎస్ కార్యదర్శి సస్పెన్షన్
- సి విజిల్ యాప్లో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : వచ్చే సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కొరడా ఝుళిపిస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నాలుగు రోజుల్లో కృష్ణాజిల్లాలో 9 మంది వాలంటీర్లు, ఒక పిఎసిఎస్ కార్యదర్శిపై వేటు వేసింది. నిబంధనల ఉల్లంఘనలపై సి విజిల్ యాప్లో పలువురు ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్నారు. కాల్ సెంటర్‌కు పెద్ద సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. పత్రికల్లో వచ్చిన వార్తలపైనా ఎన్నికల సంఘం నిఘా ఉంచింది. ఈనెల 16న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల నిబంధనావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ప్రచారంలో సమాన అవకాశాలు కల్పించడానికి, ప్రచారంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పరచడం, ఘర్షణలు జరగకుండా చూడడం కోసం నిబంధనావళిని రూపొందించారు. ఈనేపథ్యంలో షెడ్యూల్ విడుదలైన తర్వాత నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నారనే ఆరోపణలపై 9 మంది వాలంటీర్లను తొలగించారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరుగురు, గన్నవరంలో ఇద్దరు, అవనిగడ్డలో ఒక వాలంటీరు చొప్పున తొలగించారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు పిఎసిఎస్ కార్యదర్శి సస్పెన్షన్‌కు గురయ్యారు.

సి విజిల్ యాప్లో 70 ఫిర్యాదులు

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్టు వేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. దీనిలో పౌరులకు అవకాశం కల్పిస్తూ సి విజిల్‌యాప్‌ను ఏర్పాటు చేసింది. ఎన్నికల ఉల్లంఘనపై సాక్ష్యాలతో సహా యాప్లో అప్‌లోడ్ చేయవచ్చు. ఫొటోలు, వీడియోలు, ఆడియో రికార్డింగ్ చేసి అప్‌లోడ్ చేయాలి. దీని అమలు పర్యవేక్షణకు జిల్లాలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలో దిగుతారు. దానిని క్షేత్రస్థాయి అధికారులకు పంపుతారు. క్షేత్రస్థాయి అధికారులు 15 నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుని 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిక అందిస్తారు. మరో 50 నిమిషాల్లో దీనిపై చర్యలు తీసుకుంటారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, ప్రచార ఉల్లంఘనలకు పాల్పడే వారికి ఈ యాప్ ద్వారా చెక్ పెట్టవచ్చు. దీనికి సంబంధించి షెడ్యూల్ అమల్లోకి వచ్చిన తర్వాత నాలుగు రోజుల్లో 70 ఫిర్యాదులు అధికారులకు అందాయి. 53 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారు. 15 ఫిర్యాదులు వాస్తవం కాదని తిరస్కరించారు. రెండు ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయి. వివిధ సమాచారాలు కోరుతూ కాల్ సెంటర్ ఫోన్లకు రోజుకు 50 నుంచి 60 వరకు ఫోన్లు వస్తున్నాయి.

యాడ్ న్యూస్‌పైన ఫిర్యాదులు

వివిధ పత్రికల్లో వచ్చిన యాడ్ న్యూస్‌పైన ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. వివిధ పత్రికల్లో వచ్చిన 19 వార్తలను గుర్తించారు. 14 వార్తలపై చర్యలు తీసుకున్నారు. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలంతో మాట్లాడిన మాటలకు సంబంధించిన వార్తలపై, సోషల్ మీడియాపైనా అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టారు.



తిలక్ సత్కారంలో కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి, ఎడి స్వర్ణలత, జెడిలు కిరణ్, కస్తూరి, మణిరామ్, సూర్య

ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్‌కు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్‌ను గురువారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ, కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఐఅండ్‌పిఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లపాటు వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన బాలగంగాధర్ తిలక్ సమాచార శాఖలో కీలకంగా వ్యవహరించి అందరి మన్ననలు అందుకున్నారని

(మిగతా 6లో)



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శుక్రవారం సాయంత్రం 6.33

సహర్ : శనివారం ఉదయం 4.56

ప్రజలకు భరోసానిచ్చేలా పోలీసుల కవాతు



ఇబ్రహీంపట్నంలో...



పెనుగంచిప్రోలులో...

ప్రజాశక్తి-విజయవాడ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు డిసిపిలు అధిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాసరావు, టి.హరికృష్ణ పర్యవేక్షణలో పశ్చిమ డివిజన్ ఎసిపి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో, సెంట్రల్ డివిజన్ ఎసిపి పి.భాస్కర రావు ఆధ్వర్యంలో పటమట పోలీస్ స్టేషన్ పరిదిలో పటమట డొంకరోడ్డు ఏరియాలో, తిరువూరు ఎసిపి ఎస్.మురళి మోహన్ ఆధ్వర్యంలో మైలవరం పోలీస్ స్టేషన్ పరిదిలో చంద్రగూడెం గ్రామంలో నందిగామ సబ్ డివిజన్ ఎసిపి డా. బి.రవికిరణ్ ఆధ్వర్యంలో పెనుగ్రంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిదిలో వెల్దుర్తిపాడు, గుమ్మడిదుర్రు గ్రామాలలో, ఆయా డివిజన్ల ఇన్స్పెక్టర్లు మరియు సుమారు 200 మంది సివిల్,ఏ.ఆర్. పారామిలటరీ బలగాలు ఎపిఎస్‌పి పోలీస్ వారితో ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ, పెనుగంచిప్రోలు ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రజలందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా పాటించడంతో పాటు, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంత ఎన్నికలకు దోహదపడాలని, ఎన్నికలలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా మండలంలో అన్ని సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లు, హింసకు దూరంగా ఉండాలని కవాతు నిర్వహిస్తూ ప్రజల్ని చైతన్యపరుస్తున్నట్లు చెప్పారు.



గురుకులంలో ప్రవేశానికి తొమ్మిది మందికి అర్హత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ఈ నెల పదో తేదీన గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో రెడ్డిగూడెం మండల కేంద్రంలోని లిఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన తొమ్మిది మంది అర్హత సాధించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చాట్ల విజయకుమార్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా పేదలైన విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి అందజేయడం, వ్యవస్థాపకులే ఉత్తమ శిక్షణతో కూడిన విద్యను అందించడం ద్వారా ఇది సాధ్యం అయిందని తెలిపారు.

పైపులైన్ల పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో మంచినీటి పంపిణి చేయు కీసర స్కీం పైప్ లైన్ మరమ్మత్తులు గురి కావడంతో మునిసిపల్ కమిషనర్ కె.హేమమాలిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలాం దష్ట్యా పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం స్కీమ్‌ను పునరుద్ధరించాలని మంచినీటి సరఫరా ఎటువంటి అంతరాయం కలగకుండా సరఫరా చేయాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మంచినీరు రాని ఏరియాలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో కళాశాల విద్యార్థి వికాస వాహిని ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం గురువారం కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ కవి, రచయిత డాక్టర్ గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసులో మెదిలో భావాలను కళాత్మక రూపంలో వర్ణించేదే కవితగా అభివర్ణించారు. సమస్త మానవాళి అంగీకరించని గొప్ప పద్ధతుల్లో కవిత్వం ఒకటిగా పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రచన, సృష్టి, ప్రచురణ, పఠనాన్ని ప్రోత్సహించాలని , భాషా భిన్నత్వాలను కవితా ద్వారా ఏకంచేసేందుకు యునెస్కో వారు ప్రతి సంవత్సరం మార్చి 21వ తేదీన కవిత్వ దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి. విజయలక్ష్మి, డాక్టర్ నీలిమా చౌడరాజు, విద్యార్థి వికాస వాహిని సెక్రటరీ వి.కేశవరావు, కెఎల్‌యూ ఇంగ్లీషు లెక్చరర్ బి.కిరణ్, గ్రంథపాలకులు మల్లిక, లతాఫణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రచారం అనుమతులకు 'సువిధ పోర్టల్'

ప్రజాశక్తి-విజయవాడ: రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అవసరమయ్యే వాహనాలు, ఇతర అనుమతుల మంజూరుకు సువిధ పోర్టల్ లేదా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్‌టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాహనాల అనుమతికి సంబంధించి దరఖాస్తుతో పాటు వాహన రిజిస్ట్రేషన్ (ఆర్‌సీ బుక్) వివరాలు, డ్రైవింగ్ లైసెన్సు, వాహన యజమాని పేరు, డ్రైవర్ పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలు జతచేయాలన్నారు. వాహనం సంచరించే ప్రదేశాల వివరాలు, రూట్ మ్యాప్ తెలియజేయాలని.. వాహన తనిఖీ అధికారి (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) నుంచి వాహనాన్ని తనిఖీ చేయించుకుని సర్టిఫికేట్ పొందాలన్నారు. తాత్కాలిక ఎన్నికల కార్యాలయం ఏర్పాట్లకు అనుమతి కోసం భవన యజమాని అనుమతి లేదా అద్దె వివరాలు, ఇతర అంచనా వ్యయం తదితర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ర్యాలీలు, రోడ్ షోలకు ప్రదేశం, రూట్ మ్యాప్, ర్యాలీలో పాల్గొనే వారి సంఖ్య, తేదీ, సమయం తదితర వివరాలను తెలియజేసి అనుమతి పొందాలన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లపై వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్‌టిఆర్ జిల్లాలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు.. ఇలా ప్రతి అంశంలోనూ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా గురువారం కలెక్టర్ డిల్లీరావు.. విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులతో కలిసి గురువారం నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ రిసెప్షన్ సెంటర్‌కు సంబంధించి ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌ను, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ రిసెప్షన్ సెంటర్‌కు సంబంధించి గాంధీజీ మహిళా కళాశాలను తనిఖీ చేశారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత.. ఇలా మూడు దశలకూ అవసరమైన ఏర్పాట్లను ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా చేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమయ్యే వివిధ కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా, సూచికల ఏర్పాటు, మౌలిక వసతులు.. ఇలా ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దష్టిసారిస్తున్నట్లు వెల్లడించారు. భద్రత పరంగా కూడా పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కలెక్టర్ వెంట రెవెన్యూతో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ లక్ష్మీ ఆదేశాల మేరకు గురువారం ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు, కిషర బాల బాలికలకు పౌష్టికాహారం, తృణధాన్యాలు, వంటి అనేక ఆరోగ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్ లో వాహనాలు నంబర్ ప్లేట్లు లేని, లైసెన్సు, వాహన ఆర్ సి బుక్ లను గురువారం తనిఖీ నిర్వహించారు. నందిగామ ఎసిపి రవి కిరణ్ ఆదేశాలతో సిఐ హనీష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ ఎస్సై విజయ్ , సిబ్బందితో గురువారం సాయంత్రం ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించడం తో పాటు ఎలాంటి అనుమతి లేని, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి, పత్రాలు లేని వాహనాలను విచారణ జరిపి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులను కోరారు.

'టోఫెల్'పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందా లంటే ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించే టోఫెల్ వంటి పరీక్షలు దోహద పడతాయని, వీటిల్లో అర్హత సాధిస్తే విదేశీ విశ్వ విద్యాలయాలు ఉపకార వేతనాన్ని కూడా మంజూరు చేస్తాయని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాంప్రదీప్ అన్నారు. తిరువూరులోని సాం ఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలల్లో గురువారం టోఫెల్ పై జరిగిన అవగాహనా సదస్సులో రాంప్ర దీప్ మాట్లాడుతూ ఆంగ్ల భాష నేర్చుకునేక్రమంలో కొన్ని తప్పులు రావడం సహజమని, వ్యాకరణ దోషాల గురించి అంతగా ఆందోళన చెందవద్దన్నారు. నిరంతరం ఇంగ్లీ ష్ దినపత్రికలను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.కోటిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డి.సింగరయ్య, సంఘ ప్రతినిధులు రత్నతేజ, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.





టిడిపికి కౌన్సిలర్ భూలక్ష్మి రాజీనామా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలోని 17వ వార్డు టిడిపి మున్సిపల్ కౌన్సిలర్ ముప్పసాని భూలక్ష్మి పార్టీకి గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్ తనను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పరిగణించాలని మున్సిపల్ కమిషనర్ వై శంకర్ నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ బీసీల పక్షాన నిలబడి ఉన్నానని చెబుతూనే బిసిలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరుపున మైలవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు గా బిసిల తరుపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు అనేక మార్లు మీడియా వేదికగా తెలియజేసినప్పటికి పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడంపై ఆవేదన చెందుతూ రాజీనామా లేఖను అందజేసినట్లు తెలిపారు. తన భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

కొత్తపల్లిలో తిరునాళ్ల ప్రారంభం

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ అంకమ్మ, మహాలక్ష్మిల అమ్మవార్ల తిరునాళ్ల, జాతరలో భాగంగా ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఉత్సవ కమిటీ సభ్యులు నరెడ్ల కృష్ణారెడ్డి, గువ్వల వీరారెడ్డి తెలిపారు. ఐదు రోజులుగా కొనసాగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజైన గురువారం అంక సేవతో ప్రారంభమైంది. రెండో రోజు జల బిందెలు, మూడో రోజు గొల్లేశం, నాలుగో రోజు పూలకత్తెర, ఐదో రోజు చిరుబండి ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గంపలగూడెం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నియమాలని అనుసరిస్తూ గ్రామాల్లో వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, జెండాలు, రాజకీయ నాయకుల విగ్రహాలు, బహిరంగ ప్రదేశాలలో కనిపించకూడదని స్థానిక ఎంపీడీవో పీవీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ కార్యదర్శులకు గురువారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- బందరు డిఎస్‌పి సుభాన్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు గురువారం బందరు డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం స్థానిక హైని హైస్కూల్ నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, జిల్లా కోర్టు సెంటర్, బస్టాండ్, కోనేరు సెంటర్, కోట తుళ్ళ వారి సెంటర్, బుట్టాయిపేట రామానాయుడుపేట, పరాసుపేట చిలకలపూడి మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ని ప్రారంభించిన డీఎస్పీ అబ్దుల్ సుభానీ .మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకునేలా, అక్రమాలకు తావులేకుండా చూడడానికి రంగంలోకి ప్రత్యేక కేంద్ర సాయుధ బలగాలు వచ్చాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు గురికాకుండా ఎన్నికల వేళ ప్రలోభాలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ మచిలీపట్నంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇప్పటి వరకు మచిలీపట్నం పోలీస్ సబ్ డివిజన్ కు 75 మందితో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని సమస్యాత్మక గ్రామాలు మరియు పట్టణాలలో, కాలనీలలో ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లు, హింసకు దూరంగా ఉండాలని కవాతు



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

నిర్వహిస్తు ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. అలాగే ప్రజలు ఎవరు కేసులలో చిక్కుకోవద్దని ఒక్కసారి కేసులలో చిక్కుకుంటే జీవితాంతం ఆ కేసు తాలూకు ఇబ్బంది ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జేవి రమణ ,, సిఆర్పిఎఫ్ బెటాలియన్ కమాండెంట్ ,పట్టణ ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది, పాల్గొన్నారు.



అనుమతుల్లేని వెంచరు నిర్మాణం అడ్డగింత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్ల వల్లూరు రెవెన్యూ పరిధిలో అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణానికి పనులు చేపడుతున్న వారిని తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది గురువారం అడ్డుకున్నారు. పదకొండు ఎకరాలలో వ్యవసాయ భూముల్లో వెంచర్ పనులు నిర్మాణం చేయడానికి ట్రాక్టర్ తో భూమిని దున్ని చదును చేసి, వెంచర్నిర్మాణానికి లేఅవుట్ తయారు చేసి బోర్డు ఏర్పాటు చేశారు. ఆఫీసు రూమును కూడా నిర్మించి, 11 ఎకరాల భూమి చుట్టూ జెండాలు పాతి వెంచర్ పనులు మొదలుపెట్టారు. తాసిల్దార్ కుసుమ కుమారి, విఆర్ఓ నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ రావు నిర్వహణకు వద్దకు వెళ్లి ఏ విధమైన పర్మిషన్ లేకుండా వ్యవసాయ భూములను వ్యవసాయాత్ర భూములుగా మార్చడానికి వీలులేదని పనులు నిలిపి వేయాలని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది వెళ్లిన అనంతరం నిర్వాహకులు మళ్ళీ పనులు మొదలుపెట్టారు. దీంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది మరలా వచ్చి నిర్వాహకులపై కేసులు పెడతామని హెచ్చరించి నిలుపుదల చేశారు.

బ్యాంక్ మేనేజర్‌ను సస్పెండ్ చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-చల్లపల్లి : డ్వాక్రా మహిళలను వేధిస్తున్న ఇండియన్ బ్యాంక్ మేనేజర్ను సస్పెండ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు,డ్వాక్రా మహిళలు ఇండియన్ బ్యాంక్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న జగనన్న ఆసరా, చేయూత లబ్ధి ఇవ్వకుండా బ్యాంక్ మేనేజర్ అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చిన లబ్ధి సొమ్మును సకాలంలో ఇవ్వకుండా ఏదో ఒక సాకు చెప్పి తమకు ఇవ్వట్లేదని ఆరోపించారు . రెండేళ్లుగా రూ.4వేలు కట్టే రుణానికి రూ.5వేలు చొప్పున కడితేనే డ్వాక్రా రుణమాఫీ లబ్ధి ఇస్తామంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి



ఆందోళన చేస్తున్న నాయకులు, మహిళలు

అడ్డాడ ప్రసాద్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీర్ రిజ్వాన్, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ మద్దతు తెలిపారు. లబ్ధిదారులను, నిరుపేద డ్వాక్రా మహిళలను వేధిస్తున్న మేనేజర్‌ను సస్పెండ్ చేయకపోతే బ్రాంచ్ ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

విధుల నుంచి వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు సచివాలయం 2 పరిధిలోని వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న చిట్టిప్రోలు నాగేంద్రబాబును విధులు నుంచి తొలగించినట్లు కోడూరు మండల ఎంపిడిఓ ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలలో పాల్గొన్నారని సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు గురువారం వాలంటీర్ని విధుల నుంచి తొలగించినట్లు ఎండిఓ తెలియజేశారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మాజీ సర్పంచి బొడ్డు సుగుణాకర్‌రావు(చిన్ని) (49) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. సుగుణాకరరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుగుణాకర్‌రావు మృతదేహాన్ని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వర్ల కుమార్ రాజా, పలువురు టిడిపి, వైసిపి నాయకులు సందర్శించి మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ధాన్యం బకాయిలు విడుదల చేయాలని నిరసన



నిరసన చేస్తున్న రైతులు, కౌలు రైతులు

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : ధాన్యం బకాయిల డబ్బులు వెంటనే విడుదల చేయాలని నందివాడ మండలంలోని తహశీల్దారు కార్యాలయం ముందు రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో ఉన్న కౌలు చట్టాలను మార్చేసి రైతు అనుమతి ఉంటేనే కౌలు రైతుగా నమోదు చేస్తామనే నిబంధనను పెట్టిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటే 15000 కోట్లు రూపాయలు కావాల్సి ఉండగా 5000 కోట్లు మాత్రమే విడుదల చేస్తే అందరు రైతులకు డబ్బు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలకోడ్ తర్వాత మళ్ళీ ఎన్నికలు పూర్తయిన తర్వాత అధికారంలోకి ఎవరు వస్తారో, రైతుల డబ్బులు అందుతాయా లేదా అనే భయాందోళనలో రైతులు ఉన్నారన్నారు. వెంటనే రైతుల డబ్బులు రైతుల ఖాతాలో పడేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉదృతం చేస్తామన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం తోలిన తర్వాత 21 రోజులలో రైతుల అకౌంట్‌లోకి డబ్బులు పడతాయని కరపత్రాన్ని ప్రభుత్వం వేయడం జరిగిందన్నారు. కానీ ధాన్యం తోలిన తర్వాత 2నెలలు గడిచినా డబ్బులు రైతులకు అందకపోవడం దారుణమన్నారు. అనంతరం నందివాడ మండల తహశీల్దారు బి నాగరాజు నాయక్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వనబోయిన శేషగిరిరావు, కాటమాల అజయ్, జువ్వనబోయిన విజయ భాస్కరరావు, బోనం రమేష్, కొల్లారెడ్డి కుమార స్వామిరెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, గోట్రు ఎలీషారావు, పొదిలి వెంకటేశ్వరరావు, చొప్పర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటికీ డబ్బులు పడలేదు

జువ్వనబోయిన శేషగిరిరావు, రైతు, తమిరిశ



తాను 70 సారలు వడ్లు తోలాను. మిల్లుకు తోలి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ అకౌంట్‌లో డబ్బు పడలేదు. మాది పూర్తిగా వ్యవసాయాధారిత కుటుంబం.

261 టిక్కీలు తోలాను

కాటమాల అజయ్, కౌలురైతు, జనార్ధనపురం



రెండు నెలలు గడుస్తున్నా నేటికీ డబ్బు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు కూడా పట్టించు కోవడం లేదు. మొత్తం 261 టిక్కీలు తోలాను.

కిరాయి కూడా మేమే భరించాం

బోనం రమేష్, రైతు, జనార్ధనపురం



450 సారలు నాలుగు నెలల క్రితం మిల్లుకి తోలడం జరిగింది. కానీ నేటికీ డబ్బు అకౌంట్‌లో పడలేదు. కిరాయి ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు కానీ మేమే భరించాల్సి వచ్చింది.

డ్రైవర్‌కు ఏడాది జైలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎయిర్పోర్ట్ వద్ద 2019 ఏప్రిల్ జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడేందుకు కారణమైన డ్రైవర్ పై నేరం రుజువు కావడంతో గన్నవరం కోర్టు న్యాయమూర్తి సంవత్సరం పాటు డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. విజయవాడ చుట్ట గుంటకు చెందిన భారతి కుటుంబ సభ్యులు కారులో గన్నవరం వస్తుండగా విమానాశ్రయం వద్ద ప్రమాదానికి గురైంది. కారు డ్రైవర్ చిరంజీవి ఈ ప్రమాదానికి కారకుడని పోలీసులు గుర్తించారు. భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు కేసు నమోదు చేయగా, తదుపరి దర్యాప్తు పూర్తి చేసారు. ముద్దాయి పై గౌరవ 12యం యం కోర్టు అదనపు మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో సాక్ష్యులను విచారించిన న్యాయస్థానం ముద్దాయిపై నేరం నిరూపణ కావడంతో 1సంవత్సరం జైలు శిక్ష మరియు 500 రూ. జరిమానా విధించారు. కోర్ట్ నందు గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

న్యాయవాదిని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని ప్రముఖ న్యాయవాది కేవీ. రమణ ను టీడీపీ లోకి రావాలని ఆ పార్టీ నేతలు ఆహ్వానించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావులు గురువారం విద్యానగర్ లోని నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. గన్నవరం నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొట్లూరి బసవరావు, ఆళ్ళ గోపాలకష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్ లు కొనకళ్ళ నారాయణరావు యార్లగడ్డ వెంకట్రావులను సన్మానించారు.



మాట్లాడుతున్న ఎండిఒ శేషమాంబ

ఎన్నికల కోడ్‌తో అప్రమత్తంగా ఉండాలి : ఎండిఒ

ప్రజాశక్తి ఘంటసాల : మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉండగా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో బి.మారుతి శేషమాంబ తెలిపారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామసచివాలయాన్ని ఎంపిడివో మారుతి శేషమాంబ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందితో ఆమె మాట్లాడుతూ ఎంసీసీ అమలు చేయడంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైన రాజకీయ పార్టీల, నేతల, ప్రచారాలకు సంబందించిన పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లు, తదితరాలు ఎక్కడైన తొలగించడం మరిచారా చూసుకోవాలని, రాజకీయ నేతల ప్రచారాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో శేషమాంబ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని ప్రసాదంపాడు బీసీ కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కోనేరు వెంకట నారాయణ, కోనేరు సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు చాగంటి పాటి వెంకటకష్ణ, వేలంకి శరత్ కుమార్, గోగం బాల కోటేశ్వరరావు, పొదిలి లలిత, అనుమోలు విజయ పాల్గొన్నారు.

ఇంటింటికీ జలం... ఇంకెంత కాలం..?



ప్రజాశక్తి-నందిగామ

ఇంటింటికీ స్వచ్ఛమైన మంచి నీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం జలజీవన్ మిషన్ (జెజెఎం) నిధులతో గ్రామాల్లో చేపట్టిన పైపులైను విస్తరణ పనులు కొలిక్కి రావడం లేదు. కృష్ణా నదిలో నీటి లోతు తగ్గిపోయింది. ఉపనదులు మునేరు, వైరా ఏర్లు ఎడారిగా మారాయి. దీంతో వేసవి ప్రారంభంలోనే తాగునీటి ఎద్దడితో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. నందిగామ మండలంలో జెజెఎం పనులకు రూ.54.75 కోట్లు మంజూరు చేశారు. నిధులు రూ.5 లక్షలు, 5 లక్షల పైన విభజించి కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తున్నారు. వాటిని పాత ట్యాంకులకు అనుసంధానం చేసి నీరు అందిస్తున్నారు. పెద్దవరంలో పనులు జరుగుతున్నాయి. కొత్త పల్లగిరిలో పైపులైను విస్తరించారు. రాఘవాపురంలో ట్యాంక్ నిర్మించి పైపులు వేశారు. నీరు విడుదల చేయలేదు. లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో పైపులైను పనులు చేస్తున్నారు. లింగాలపాడులో పాత ట్యాంకు శిథిలావస్థలో ఉంది. కొత్త ట్యాంకు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్‌సి కాలనీలో సంప్ నిర్మించడానికి రూ.12 లక్షలు మంజూరు చేశారు. పనులు మొదలు కాలేదు. కృష్ణానదిపై కాట్రేనిపల్లి వద్ద నిర్మించిన పథకం ద్వారా అడవిరావులపాడు సిసిడబ్ల్యుఎస్ పథకంతో గ్రామాలకు నీటి సరఫరా సాగుతుంది. మాగల్లులో జెజెఎం నిధులతో ట్యాంకు నిర్మించి పైపులైను విస్తరించారు. దాములూరు, కొణతమాత్మకూరు గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ట్యాంకుల స్థానంలో కొత్తవి నిర్మించాలనే ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. రెట్రో ఫిట్టింగ్ పనులకు రూ.7.15 కోట్లు, అగ్మెంటేషన్ పనులకు రూ. 1.98 కోట్లు మంజూరు చేశారు. అంబరుపేట ఎస్‌సి కాలనీలో జెజెఎం పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిఓ నెం 918 కింద జెజెఎం పనులకు రూ.45.62 కోట్లు మంజూరు చేశారు. టెండర్లు పూర్తవలేదు.

ముమ్మరంగా పైపులైను పనులు

నందిగామ ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవితేజ

జెజెఎం నిధులతో గ్రామాల్లో పైపులైను విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.





డివిఆర్ కాలనీలోని మంచినీటి ట్యాంకు, ఎడారిగా మారిన నందిగామ మునేరు

నిమ్రాలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: స్థానిక నిమ్రా డెంటల్ కాలేజీలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య మాట్లాడుతూ నోరు ఆరోగ్యంగా ఉంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉన్నట్టే భావించాలని, ప్రతి ఒక్కరూ నోటిని, పళ్ళను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. సెల్ఫీ బూత్, హెల్త్ టాక్, స్లోగన్ రైటింగ్ వంటివి ప్రత్యేకంగా నిలిచాయి. అందులో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలను ప్రిన్సిపల్ అందజేశారు. ఓరల్ హెల్త్ మంత్ సందర్భంగా నిమ్రా దంత వైద్యశాలలో నెల రోజుల పాటు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత డాక్టర్ రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం గ్రామపంచాయతీలో పని చేస్తున్న ముత్యాల గంగరాజు ఇటీవల మరణించాడు. గంగరాజుకు భార్య



నలుగురు పిల్లలు ఉన్నారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఆర్‌ఆర్‌వి పుష్పకుమారి, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు పి.జ్యోతి, హాకర్స్ యూనియన్ మైలవరం అధ్యక్షులు వేముల శ్రీను, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వీరమ్మ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కోకన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. వీరికి శ్రీరాం తాతయ్య పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, తెల్లూరి వెంకటకృష్ణారెడ్డి, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎస్ఎంఎస్ క్రాప్ ప్రొడక్షన్ ద్వారా సహజ వ్యవసాయం కోసం ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల రైతులు తమ పేర్లను నమోదు చేసుకొని ప్రయోజనం పొందాలని కెవికె ప్రతినిధి గురువారం తెలిపారు. ఆసక్తి గల వారు 9985953908 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎన్నికల నియమాలపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండలంలోని పంచాయతీ గ్రామ కార్యదర్శులకు ఎన్నికల నియమావళి తదుపరి చర్యల మీద అవగాహన కార్యక్రమం గురువారం ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. వాలంటీర్లపై ఏ విధమైన ఫిర్యాదులు వచ్చినా అదే రోజు మూడు గంటల్లో నివేదించాలన్నారు. సభ, సమావేశ అనుమతులు, మైకు అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. శాఖాపరంగా చట్ట ప్రకారం ఏవైనా ఫిర్యాదులు వస్తే తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి మనోజ్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తహశీల్దారు కార్యాలయంలో జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి



ఎస్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జగ్గయ్యపేట మునిసిపల్ కమిషనర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పిఎస్ ఉమన్ ఎస్ఐ బి.అనూష, సిఐఎస్ఎఫ్ సెంట్రల్ ఫోర్స్ సహాయంతో గుంటుపల్లి రమేష్ నగర్ సిప కన్వెన్షన్ హాల్ వద్ద గల పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహన తనిఖీలు చేశారు. ఈ క్రమంలో టొయోటా ఇన్నోవా కార్లో ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. చిక్మంగళూరు కర్ణాటక ఏరియాకు చెందిన శంకర్ పుర పవన్‌కుమార్, బెంగళూరు టౌన్ కు చెందిన చిట్టి శివప్రసాద్, విజయనగర్ సౌత్ అండ్ బెంగళూరు టౌన్‌కు చెందిన పునీత్ గౌడ్ వంద గ్రాముల గంజాయి కలిగి ఉండటంతో గంజాయి, కారును సీజ్ చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

బూత్ కమిటీ నియామకం

ప్రజాశక్తి-వత్సవాయి

మండలంలోని దబ్బాకుపల్లి గ్రామంలో వైసిపి బూత్ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగాపు వెంకటేశ్వర్లు, కొంగర కనకారావు, నిమ్మకాయల త్రివేణి బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు సయ్యద్ బాబు, గ్రామ సర్పంచ్ కొట్టే నగేష్, ఉప సర్పంచ్ బాలకృష్ణ, షేక్ రన్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షులు పండగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'మిక్' అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉమాకు డాక్టరేట్

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎల్.ఉమ ఆంగ్లంలో డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ తెలిపారు. ఆంగ్ల విభాగంలో ఎ సైకో అనలిటికల్ స్టడీ ఆఫ్ ది సెలెక్ట్ నోవెల్స్ ఆఫ్ అనిత దేశాయ్ అండ్ శశి దేశ్పాండే అనే అంశంపై ఉమ చేసిన పరిశోధనకు గాను, గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. తాను చేసిన పరిశోధనల వల్ల మనుషుల మానసిక పరిస్థితి గురించి, వారి ఆలోచన విధానం మరింతగా మెరుగుపరుచుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని డాక్టర్ ఎల్.ఉమ తెలిపారు. ఈ సందర్భంగా ఉమాను మిక్ కళాశాల సిఈఓ డి. పాండురంగారావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం.సుహాస్, ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తదితరులు అభినందించారు.



కోడిపందేల శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బలుసుపాడు గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 23 బైకులు, 17 కత్తులు, రూ.18,300 నగదు, 2 కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు చిల్లకల్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో షేర్ మహమ్మద్ పేట నుండి జగ్గయ్యపేట వెళ్లే దారిలో కరెంటు స్తంభాన్ని తుపాన్ కారు గురువారం ఢీకొంది. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండి కారు నడిపినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక్కసారిగా కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగిపోయింది. ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

ఎల్‌బిఆర్‌సిఇకి అవార్డు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు బెస్ట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్ అవార్డు వచ్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల రెండో తేదీన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సొసైటీ ఆధ్వర్యంలో సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, హైదరాబాదు లో జరిగిన జాతీయ ఉపాధి అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో అవార్డు అందుకున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అప్పారావుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు కూడా ఈ సందర్భంగా ఐమాక్స్ సీఈవో సాయి సతీష్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.

వెల్వడంలో మట్టి తరలింపుపై రగడ



మట్టి తవ్వకాలను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-మైలవరం: అనుమతులు లేకుండా మట్టి తరలింపును అడ్డుకోవడంతో రెండు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గతేడాది క్రితం గ్రామంలోని తూర్పు చెరువు మట్టిని సమీపంలోని శివాలయం పక్కన ఉన్న శీలం రామకృష్ణారెడ్డి పొలంలో గ్రామ సర్పంచి ధర్మరాజు మరికొందరు కోట్లాది రూపాయల విలువచేసే మట్టిని డంపు చేశారు. అప్పటి నుండి ఆ మట్టిని గ్రామ సర్పంచ్ ధర్మరాజు మరికొందరు ఇటుక బట్టీలకు తరలించే ప్రయత్నం చేయగా అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు తోట తిరుపతిరావు అడ్డుకున్నారు. మట్టిని ఇటుక బట్టీలకు కొంతమంది అక్రమార్కులు లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని తిరుపతిరావు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే మట్టి విషయమై ఇరు వర్గాల మధ్య కొట్లాట జరగడంతో కేసులు నమోదయ్యాయి. మరలా బుధవారం అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా సర్పంచ్ ధర్మరాజు వర్గం వారు ప్రొక్లైను సహాయంతో టిప్పర్లలో మట్టిని సమీపంలోని ఇటుక బట్టీలకు తరలిస్తుండగా తోట తిరుపతిరావు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాట మాటపెరిగి తోపులాట జరిగింది. తిరుపతిరావుకు స్వల్ప గాయాలయ్యాయి. తోట తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ హరిప్రసాద్ ప్రొక్లైన్‌ను స్వాధీన పరుచుకున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలించొద్దని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది మట్టి ని ఎవరు నిలువ చేశారు మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారు వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

సామాజిక సేవలో టిఎస్ఆర్



కరోనా సమయంలో సేవలందించినగాను టిఎస్ఆర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కోడూరు : మానవసేవే మాధవసేవ, మనం ఎంత సంపాదించింది అన్నది కాదు సంపాదించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత సహాయం చేస్తే ఆ తృప్తి వేరేగా ఉంటుంది. సంపాదనతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. అదే కోవకు చెందిన వ్యక్తి సిని నిర్మాత, టీఎస్సార్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు. కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు బీసీ కులంలో పుట్టి చిన్నతనంలో అనేక కష్టాలు నష్టాలు ఎదుర్కొని ఎంతో పట్టుదలతో అంచలంచలుగా ఎదిగి నేడు ఒక టీఎస్సార్ గ్రూప్ చైర్మన్ గా, ఒక సినీ నిర్మాతగా, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులుగా, ఉమ్మడి కష్ణాజిల్లా బీసీ సంఘం అధ్యక్షులుగా ఎదిగారు. టిఎస్ఆర్ గ్రూప్ అంటే సేవా కార్యక్రమాలకు మారుపేరుగా నిలుస్తూ వస్తుంది. కాంట్రాక్టర్ గా పని చేస్తూ సంపాదించిన డబ్బు లో కొంత పేదలకు ఖర్చు పెడుతూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవే పరమావధిగా ఉంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు తిరుపతి శ్రీనివాసరావు. కోడూరుకు చెందిన తిరుపతి శ్రీనివాసరావు విజయవాడలో వ్యాపారం రీత్యా ఉంటూ ప్రతి ఆదివారం స్వగమైన కోడూరులో ఉంటూ ప్రజలకు ఎటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. కరోనా సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో టీఎస్సార్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వందలాది మందికి నిరుపేదలకు అన్నదానం నిర్వహిస్తూ, ఆర్థికంగా ఆదుకొన్నారు.

బీసీల సమస్యలపై నిరంతర పోరాటం

ఉమ్మడి కష్ణా జిల్లా బీసీ సంఘం అధ్యక్షులుగా ఉంటూ, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులుగా తిరుపతి శ్రీనివాసరావు వుంటూ రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరలు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేశారు. కష్ణా జిల్లా వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అనేక ఉద్యమాలను తిరుపతి శ్రీనివాసరావు చేపట్టారు.

ఆరు మండలాల్లో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు

వేసవికాలంలో మంచినీటి కోసం ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని అనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కూడా కోడూరు మండలంలో టీఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాల ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది ఎండలు విపరీతంగా ఉండడంతో ముందుగానే అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కూడా టీఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాలను గత రెండు రోజులు కిందటనే తిరుపతి శ్రీనివాసరావు, వారి కుమారులు ప్రారంభించారు.

రెండు రోజుల కిందట అవనిగడ్డలో జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఆత్మీయ సదస్సులో పలువురు మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాసరావు ను రాజకీయాల్లోకి రావాలని కోరారు. అయితే రాజకీయలపై ఏవిషయం చెప్పకుండా దాటువేసినప్పటికీ కుల సంఘ నాయకులు చెప్పిన విషయాన్ని ఆలోచించి త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని తిరుపతి శ్రీనివాసరావు తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం దేశాయిపేటలోని గో సంఘం జి ప్లస్ త్రీ కాలనీ లబ్ధిదారులకు వెంటనే సక్రమంగా తాగు నీరుని అందించాలని,వీధిలైట్లు ఏర్పాటు, పారిశుధ్యం చేయించాలని సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ, జి ప్లస్ త్రీ లబ్ధిదారుల ఆధ్వర్యంలో కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సంతకాల సేకరణ చేసారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గో సంఘం జి ప్లస్ త్రీ కాలనీలో సుమారుగా 50 మంది లబ్ధిదారుల నివాసం ఉంటున్నారని, సాయంత్రం 6 దాటితే చీకటి మయంగా ఉంటుందని, బయటకు వెళ్ళుటకు చాలా ఇబ్బందికి వారి గురవుతున్నారని అన్నారు. నివాసం ఉంటున్న వారికి సక్రమంగా మంచినీరు అందించే సౌకర్యం లేదని, పిల్లలు, పెద్దలు,వద్ధులు మంచినీరు లేకపోవడం వలన తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. వీధులన్నీ చెత్త చెదారంతో నిండి ఉన్నాయని పారిశుధ్య కార్మికులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.అనంతరం నగర కమిషనర్ బాపి రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండి యూనస్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



దాడి చేసిన వారిని శిక్షించాలని పోలీసులను కోరుతున్న మత్స్యకార ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 8వ తేదీన నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామంలో నాయుడు శివరామకృష్ణ తండ్రి సహదేవుడు అతని కుటుంబంపై జరిగిన దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నాగాయలంక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ని కలిసి విజ్ఞప్తి చేశారు. అగ్నికుల క్షత్రియ కుల సంఘాలు మత్స్యకార జేఏసీ కుల నిర్మూలన పోరాట సమితి బీసీ సంఘాలతో కలిసి శివరామకష్ణ సహదేవుడు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధితులు చెప్పిన కేసు వివరాలను బట్టి ముద్దాయిలు ఉద్దేశపూర్వకంగానే శివరామకష్ణ అతని కుటుంబం పై చంపాలనే ఉద్దేశంతో దాడి చేశారని, శివరామకష్ణపై రాడ్లు కర్రలు బ్లేడ్లతో విచక్షణ రైతంగా దాడి చేశారనే విషయాన్ని పోలీసుల దష్టికి మరో మారు తీసుకెళ్లడం జరిగిందని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. శివరామకష్ణ కుటుంబంపై నిందితులు చంపాలనే ఉద్దేశంతోనే దాడి చేశారని, ఈ దశగా కేసు దర్యాప్తు చేయాలని పోలీస్ అధికారులను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిషరీస్ మెన్ చైర్మన్ రాజశేఖర్, అగ్నికుల క్షత్రియ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీకాంత్, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు చార్లెస్, మత్స్యకార సంఘాల నాయకులు కోలా బాలాజీ పాల్గొన్నారు

వెంచరు తొలగింపుకు అధికారుల యత్నం

- రాజకీయ నేతల వత్తిడితో వెనుకడుగు
- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన : దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని చందంగా ప్రస్తుత పాలకుల పనితీరు తయారయింది. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నా పట్టించుకోవాల్సిన అధికారులు, నాయకులు ఒత్తిళ్లకు తలొగ్గాల్సిందేనని మరో మారు స్పష్టమైంది. ఇది గురువారం మండల పరిధిలోని బల్లిపర్రు పంచాయతీలో హైవే రోడ్డుకి ఆనుకుని ఉన్న 26 ఎకరాల్లో అనుమతి లేకుండా వేసిన ఈ వెంచర్లపై జరిగిన సంఘటన. వివరాల్లోకెళితే మండల పరిధిలోని బల్లిపర్రు పంచాయతీలో ఈనెల మూడో తేదీన "అడ్డగోలుగా వెంచర్లు" అన్న శీర్షికన ప్రజాశక్తిలో వెలువడిన సంగతి పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన ముడా అధికారులు పంచాయతీలోని విఆర్ఓ, కార్యదర్శులకు సంబంధిత సర్వే నంబర్ల ఆధారంగా భూ యజమానులకు నోటిసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. వారం పది రోజులు గడిచిన కార్యదర్శులు ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయడం చేయకపోవడం పట్ల సాక్షాత్తు ముడా అధికారులే రంగ ప్రవేశం చేశారు. యజమానులకు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అయినప్పటికీ భూ యజమానులు స్పందించక పోవడంతో, దీనిపై ఆగ్రహించిన ముడా అధికారులు గురువారం లేఔట్ లో ఉన్న రోడ్లను, అలాగే సరిహద్దుల్లో వేసిన పిల్లర్లను తొలగించేందుకు రంగం సిద్ధం చేశారు. అంతేకాకుండా ముందస్తు చర్యగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయంపై ఫిర్యాదు కూడా చేశారు. దీనిని నిర్వీర్యం చేసేందుకు భూ యజమానుల వద్ద నుంచి ముప్పు వాటిల్లుతుందని అందుకు సహకారం కావాలని అర్జీలో దాఖలు చేశారు. దీంతో పెడన ఎస్సై-2 ఎస్ సత్యనారాయణ మరో నలుగురు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. వీరితోపాటు ముడా ప్లానింగ్ ఆఫీసర్ (పిఓ) శాంతిలత, జూనియర్ పిఓ సుజని తోపాటు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఘటన స్థలాన్ని చేరుకుని జెసిబి లతో లేఅవుట్లే వేసిన సరిహద్దురాలను పిల్లర్లను ధ్వంసం చేయడం ప్రారంభించారు. ప్రారంభించిన కేవలం 20 నిమిషాల్లోనే భూ యజమానుల గుత్తేదారులు అక్కడికి చేరుకున్నారు. చేరుకున్న మరో 10 నిమిషాల్లోనే వచ్చిన మడ సంబంధిత అధికారులు జెసిబి లతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.


అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ముడా వివో శాంతిలత


నిలిపివేసిన పని వద్ద ఖాళీగా ఉన్న జెసిబి.

ఒక ఫోన్ తోనే ఆగిన నిర్వీర్యం

భూయజమానుల గుత్తేదారులు అక్కడ చేరుకోగానే విధుల్లో ఉన్న శాంతిలతాకు ఫోన్ వచ్చింది. దాదాపు పది నిమిషాల పాటు ఫోన్లో మంతనాలు జరిగాయి. సంభాషణ ముగిసిన అనంతరం సంబంధిత సిబ్బందిని, జెసిబి లను తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోవడం ఆశ్చర్యం కలిగించింది. అయితే ఆ ఫోన్లో సంభాషించింది ఆ శాఖ చైర్మన్ భర్తని గుత్తేదారులు చెప్పడం విశేషం. ఈ కార్యక్రమంలో పంచాయతీ విఆర్ఓ గణేష్, కార్యదర్శి బల్ల నాగరాజు, ముడ కార్యాలయ సర్వేయారుతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

సిఎంపై విమర్శలు సిగ్గుచేటు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి లో ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ప్రతిపక్షాలు సైకో అంటూ ప్రచారం చేయడం అమానుష చర్యని ఎమ్మెల్యే రమేష్‌బాబు తీవ్రంగా ఖండించారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డలోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగాయలంక అవనగడ్డ మోపిదేవి చల్లపల్లి మండలాలకు చెందిన నేతలు కార్యకర్తలు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ను పరిచయం చేసుకున్నారు సందర్భంగా రమేష్ బాబు ప్రతిపక్ష పార్టీల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి చేసిన ముఖ్యమంత్రి జగన్‌పై పొత్తులతో పార్టీలు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు నలకుర్తి రమేష్‌లతో పాటు నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక పరాసుపేట కు చెందిన ఇమ్రాన్ భాషా కు మైత్రి ఫౌండేషన్ సభ్యులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కష్ణా యూనివర్సిటీ లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఇమ్రాన్ భాషా గత నెలలో డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తుండగా రోడ్డుప్రమాదం జరిగి కుడి కాలు వేళ్ళు విరిగిపోవడంతో అప్పటినుంచి బెడ్ మీద ఉంటూ ఇంటికే పరిమితం అయ్యారు. ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఇల్లు కూడా గడవక సాయం కోసం మైత్రీ ఫౌండేషన్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబానికి 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల మరియు వైద్య ఖర్చులు నిమిత్తం 2 వేల రూపాయలు నగదు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మైత్రీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె. వేణుకుమార్, సభ్యులు రామకష్ణ మాస్టారు, అయ్యప్ప,తోకల రమేష్,రిలాక్స్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బృందం క్షేత్రస్థాయి పర్యటన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగ అధిపతి ఏ వీర కుమారి ఆధ్వర్యంలో బిఏ విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటన నిమిత్తం అవనిగడ్డ జీవిత బీమా శాఖ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు విద్యార్థులకు క్షేత్ర పర్యటన అనుభవపూర్వక విద్యాభ్యాసనకు ఉపయోగపడుతుందన్నారు. ఏవో సిహెచ్ ప్రభాకర్ రావు జీవిత బీమా సంస్థ ప్రాధాన్యతను వివరించారు. యుగంధర్ బీమా సంస్థ అందించే సేవలు రకాలు వి వై వల్ఐసి రుణ సౌకర్యాలు ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలన్నారు. 12 రూపాయలకి లక్ష రూపాయలు బీమా ఇస్తుందన్నారు. ట ర్మ పాలసీ ఉపయోగం గురించి తెలిపారు. విద్యార్థులకు ఉపయుక్తమైన క్షేత్ర పర్యటనను ఏర్పాటు చేసిన అర్థశాస్త్ర అధ్యాపకులు వీర కుమారిని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమారాణి ప్రశంసించారు

ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్‌కు సత్కారం

(మొదటి పేజీ తరువాయి)
కొనియాడారు. తన విధుల్లో సహకరించిన సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఐఅండ్‌పిఆర్ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పోతుల కిరణ్ కుమార్, తేళ్ల కస్తూరి, మణిరామ్, సూర్య చంద్రరావు, చీఫ్ ఇంజినీర్ మధుసూదన్ రావు తదితరులు తిలక్ సేవలను కొనియాడారు. అనంతరం తిలక్, ఉషారాణి దంపతులను కమిషనర్ సత్కరించి జ్ఞాపికను అందించారు.

CHANGE OF NAME

I, **ABDUL SHA BEENA BEGUM** (Old Name), W/o. **PATTAN GHAN SHAHEEDA,** Resident of Door No.5-57, Lankapalli Village, Ghantasala Mandal, Krishna District - 521131, Andhra Pradesh. I have changed my name as **PATTAN SHABEENA** (New Name) W/o.**PATTAN GHAN SHAHEEDA,** Hereafter my name is known as **PATTAN SHABEENA** (New Name) W/o. **PATTAN GHAN SHAHEEDA.**

గ్రామ పంచాయతీ కార్యాలయం-అరిపిరాల
నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, అరిపిరాల గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2024వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	పిడబ్ల్యుఎస్ స్కీమ్ నిర్వహణ మంచి నీటి సరఫరా నిమిత్తం	2	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము
2)	ఎలక్ట్రిషియన్	1	-డిటో-	-డిటో-

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2. గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- శ్రీమతి గోవాడ వసుంధర, సర్పంచ్, గ్రామ పంచాయతీ, అరిపిరాల

సం/-శ్రీ ఎం.శివ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ, అరిపిరాల.

గ్రామ పంచాయతీ కార్యాలయం-రామాపురం
నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, రామాపురం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2024వ తేదీ మధ్యాహ్నం 1-30 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	పిడబ్ల్యుఎస్ స్కీమ్ నిర్వహణ మంచి నీటి సరఫరా నిమిత్తం	1	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము
2)	ఎలక్ట్రిషియన్	1	-డిటో-	-డిటో-

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2. గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- శ్రీ మేడేపల్లి ప్రసాద్ సర్పంచ్, గ్రామ పంచాయతీ, రామాపురం

సం/- శ్రీ వి.వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ, రామాపురం.

గ్రామ పంచాయతీ కార్యాలయం- వెంకట రాఘవాపురం
నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, వెంకట రాఘవాపురం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 26-03-2024వ తేదీ మధ్యాహ్నం 1-00 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	పిడబ్ల్యుఎస్ స్కీమ్ నిర్వహణ మంచి నీటి సరఫరా నిమిత్తం	1	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2. గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- శ్రీ కాకరాల సుభాష్‌చంద్రబోస్ సర్పంచ్, గ్రామ పంచాయతీ, వెంకటరాఘవాపురం

సం/- శ్రీ వి.వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ, వెంకటరాఘవాపురం

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు మరియు 14వ అదనపు జిల్లా కోర్టు నందు
FCOP : 695/2022

బిట్వీన్
గొర్రెల సుజాత అలియాస్ తలారి సుజాత ...పిటీషనర్
మరియు
గొర్రెల అజయ్‌కుమార్ .... రెస్పాండెంట్
టు,
గొర్రెల అజయ్‌కుమార్, తండ్రి : కనకారావు, డోర్ నెం. 5-191, పంచాయతీ రోడ్డు, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పైన పేర్కొన్న FCOP : 695/2022 ను గొర్రెల సుజాత అలియాస్ తలారి సుజాత విడాకుల నిమిత్తమై తన భర్త గొర్రెల అజయ్‌కుమార్‌పై కేసు దాఖలు చేయటమైనది. సదరు FCOP : 695/2022 రెస్పాండెంట్ అయిన గొర్రెల అజయ్‌కుమార్ హాజరు నిమిత్తమై ది. 15-4-2024నకు వాయిదా అయివున్నది. కావున ది. 15-4-2024న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి తమ ఆక్షేపణలను తెలియజేయ వలసినది. లేనియెడల తమ పరోక్షమున కేసు తీర్మానింపబడునని తెలియ జేయటమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదాతేది : 15-4-2024
ఉదయం 10-30 గం.లకు

ఇట్లు
గొర్రెల సుజాత,
పిటీషనర్, విజయవాడ.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: GUDIVADA
E.P.No. 27/2023 IN O.S.No. 247/2006

Between :
Sannala Sivarama Chandra Prasad ... D.H.R.
And
1. Sunkara Sri Krishna (died)
2. Sunkara Vijaya Durga, W/o. (Late) Sri Krishna,
3. Sunkara Lakhmi Narayana Prasad,
4. Sunkara Meghana, D/o. (Late) Sri Krishna,

JDR's 2 to 4 are R/o. Flat No. 403, Surekha Towers, Opposite Fire Station, Machilipatnam- 521 001. Krishna District.
... J.D.R's 1 to 4.

NOTICE BY PUBLICATION TO JDR's 2 TO 4

Please take notice that the DHR in the above case have filed an Execution Petition to realize the decretal debt against the estate of the deceased Sunkara Sri Krishna who is referred as (JDR-1) and now it is coming for service of notice under order XXI Rule 22 to his legal representatives i.e., you the JDR's 2 to 4 and for your appearance in the above Court of Law.

Despite of several efforts made by the DHR to cause summons served upon you and you the JDR's 2 to 4, having failed to appear before the Honorable court, this notice by publication is pleased to order by the Honorable court.

Hence you are hereby required to appear before the above Honorable court on 01-04-2024 at 10.00 A.M. either in person or by pleader. In default of your appearance on the aforementioned date and time, you will be set-exparte and the petition will be heard and determined in your absence by granting the relief's prayed in the Petition.

(By order of the Honorable Court)

K. Siva Prasad,
Advocate, Gudivada,
Krishna District,
Mobile: 934 660 1854

Gudivada
19-03-2024

మహారాజశ్రీ తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 32/2023 ఇన్ 13/2023
ఇన్ ఓ.యస్. నెం. 36/2023

బిట్వీన్ :
మెరుగు నాగభూషణం .... పిటీషనర్ / వాది
మరియు
1. అనుమోలు రాజేంద్రప్రసాద్, తండ్రి : వెంకయ్య అలియాస్ వెంకటేశ్వరరావు, తిరువూరు, తిరువూరు మండలం, యన్.టి.ఆర్.జిల్లా.
2. అనుమోలు కృష్ణకుమారి, భర్త : వెంకయ్య అలియాస్ వెంకటేశ్వరరావు, తిరువూరు, తిరువూరు మండలం, యన్.టి.ఆర్.జిల్లా.

.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పై నెంబరు ఐ.ఎ.లో ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినా గాని మీరు తీసుకోకుండా కాలాహరణం చేయుచున్నారు. కావున పై నెంబరు ఐ.ఎ.లో హాజరు నిమిత్తం ది. 25-4-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కాబట్టి మీరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల పరోక్షంగా విచారణ జరిపి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మేకల రవి,
న్యాయవాది, తిరువూరు.
సెల్ : 9491958845.

గ్రామపంచాయతీ కార్యాలయం, చోరగుడి
పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్ /2024 **తేది : 21-3-2024**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, చోరగుడి గ్రామపంచాయతీ నందు 2024-25వ సం॥నకు అనగా ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకుగాను ది. 26-03-2024 మంగళవారం ఉదయం 11-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1)	- డిటో -	- డిటో -

సం/- టి.వి.రమణ, పంచాయతీ కార్యదర్శి, చోరగుడి గ్రామపంచాయతీ.

గొడవర్రు గ్రామపంచాయితీ కార్యాలయం
కంకిపాడు మండలం

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, గొడవర్రు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు రేటు కాంట్రాక్టు పద్ధతి పై ఈ దిగువ పనులు నిర్వహించుటకు గాను ది. 26-03-2024 వ తేదీ మంగళవారం ఉదయం గం.10:30 ని., ల నుండి గం.12:30 ని.,ల వరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు గం.12:45 ని.,లకు హాజరైన టెండరు దారుల సమక్షములో సీల్డ్ టెండర్లు తెరవ బడును. మిగిలిన వివరములు గ్రామపంచాయితీ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పని వివరములు	పనిచేయవలసిన కాలం	ధరావత్తు
1.	కాంట్రాక్టు లేబరు ప్రజారోగ్య పనులు నిర్వహించుటకు ఎనిమిది (8) మంది వ్యక్తుల సేవలు	ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు (10 మంది వ్యక్తుల సేవలు)	5000/-
2	కాంట్రాక్టు లేబరు ట్యాంకు వాచర్ పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (1) సేవలు		
3	కాంట్రాక్టు లేబరు ఎలక్ట్రికల్ పనులు నిర్వహించుటకు ఒక వ్యక్తి (1) సేవలు		

నోట్:- కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గత అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ నిధులను బట్టి పే మెంటు చెల్లించబడును మరియు విధులకు హాజరైన వ్యక్తులకు CFMS ID ద్వారా మాత్రమే చెల్లింపు చేయబడును.

సం॥ మేరుగు విజయ చంద్రశేఖర్ సర్పంచ్, గొడవర్రు గ్రామపంచాయతీ, కంకిపాడు మండలం

సం॥ టి. శ్రీనివాస్ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, గొడవర్రు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, మోపర్రు
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2024 **తేది:21-3-2024**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, మోపర్రు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు ది. 01-4-2024 నుండి ది. 31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు పనిచేయుటకు ది. 23-3-2024 వ తేదీ శనివారం ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీ పత్రం
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణ మరియు వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు-1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం

గమనిక: గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం/- శ్రీమతి జూపల్లి కమలకుమారి సర్పంచ్, మోపర్రు గ్రామపంచాయతీ, పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా

సం/- శ్రీ ఎన్.సాంబశివరావు పంచాయతీ కార్యదర్శి, మోపర్రు పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయతి కార్యాలయము, వింజరంపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2024 **తేది:19-3-2024**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, విజరంపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు ది. 01-4-2024 నుండి ది. 31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు పనిచేయుటకు ది. 23-3-2024 వ తేదీ శనివారం సాయంత్రం 3-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీ పత్రం
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణ మరియు వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు-1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం

గమనిక: గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం/- శ్రీ కొమ్మ వెంకటేశ్వరరావు సర్పంచ్, వింజరంపాడు గ్రామపంచాయతీ, పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా

సం/- శ్రీ ఎన్.సాంబశివరావు పంచాయతీ కార్యదర్శి, వింజరంపాడు పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా

కరిగిపోతున్న కొండగట్టు

- సావరగూడెంలో యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ రవాణా
- జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సావర గూడెం, ముస్తాబాద్ శివారు ప్రాంతంలోని కొండ గట్టులను అక్రమంగా కొల్లకొట్టేస్తున్నారు. అంతా రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసే జరుగుతోందనే వాదన ఉంది. గత నెల రోజులుగా కొండపై గ్రావెల్ యథేచ్ఛగా తరలిపోతోంది. గన్నవరం మండలం ముస్తాబాద్ శివారులో గ్రావెల్ లూటీ జరుగుతుంది. కొండగట్టుపై ఈ అక్రమ తవ్వకాలు సాగు తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలాగే పరిస్థితి కొనసాగితే కొద్ది రోజులకు కొండ కరిగిపోతుంది. పొక్లెయిన్, పది లారీలు పెట్టి గ్రావెల్ ను తరలించుకు పోతున్నారు. ఎంతో విలువైన ప్రకతి సంపదను కొల్లగొడుతున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సావరగూడెం లో కొండను కొంతమంది రాజకీయ శక్తులు ఆక్రమించాయి. మరోవైపు అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా జరుపుతున్నారు. పెద్దపెద్ద బండరాళ్లను ప్రోక్లైన్తో పగలకొట్టేస్తున్నారు. రైల్వే లైన్ పనులకు ఈ రాయిని తరలిస్తున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా గ్రావెల్ విజయవాడ పరిసర ప్రాంతాలకు తోలేస్తున్నారు. జేబులు నింపుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పంచాయితీకి రూపాయి ఆదాయం రావడంలేదని చెబుతున్నారు. రోడ్లు కూడా దెబ్బతింటున్నాయని అంటున్నారు. అక్రమ తవ్వకాలను ఆపే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ఈ అక్రము గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేసేలా చర్యలు చేపట్టాలని, ఇప్పటివరకు తగ్గిపోయిన దానికి కొలతలు వేసి డబ్బు కట్టించాలని ముస్తాబాద గ్రామస్తులు డిమాండ్ చేసు న్నారు. ఈ తవ్వకాల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు దష్టికి తీసుక వెళ్లినట్లు ఓ నాయకుడు చెప్పారు.

ఈ గ్రావెల్ ఎక్కడకు వెళుతుందంటే..

పొక్లెయిన్ పెట్టి తవ్వుతున్న రబ్బీసు లారీ ద్వారా విజయవాడ, ముస్తాబాద పరిసర ప్రాంతాలకు తరలి పోతుందని చెప్పారు. కంపెనీ స్థలాలను మెరక చేయడానికి ఇక్కడ నుండి గ్రావెల్ తీసుకుపోయి అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ, మైనింగ్ అధికారుల దష్టికి వెళ్ళినా రాజకీయ పలుకుబడితో వారిని రాకుండా చేస్తున్నారనే వాదన ఉంది. సాధారణ వ్యక్తులు ఎవరైనా ట్రాక్టర్ గ్రావెల్ని తీసుకు వెళితే కన్నెర్ర చేసే రెవెన్యూ అధికారులు, లారీలకు లారీలు గ్రావెల్ తరలిపోతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్న గ్రామస్థులను ఉత్పన్నమవుతుంది. ఈ గ్రావెల్ తో తమ గ్రామంలో రోడ్ల పోసిన పరిస్థితి కనిపించడం లేదని ముస్తాబాద, వెదురుపావులూరు వాసులు చెబుతున్నారు.

గ్రావెల్ తవ్వకాలు ఆపడం లేదు.. గంగాధర్

ముస్తాబాద్ శివారు, సావర గూడెం పరిధిలోని కొండగట్టుపై గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న మాట నిజమే. లారీలతో గ్రావెల్ని తరలిస్తున్నారు. అధికారులు స్పందించాలి.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఇఒపిఆర్‌డిపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినా పంచాయతీ కార్యదర్శులతో సచివాలయం సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేస్తున్న అవనిగడ్డ ఈవోపీఆర్డి శైలజ కుమారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి టిడిపి నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మే నెలలో ఎన్నికలు జరగనున్నాయని, కేంద్ర ఎన్నికల సంఘం వారు షెడ్యూల్డ్ ప్రకటించిన దగ్గర నుండి ఎన్నిక ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ ఎన్నికల నియమాలు తుంగలో తొక్కి లబ్ధిదారులకు ఈవోపీఆర్డి శైలజా కుమారి ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం చేస్తూ ప్రచారం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలాని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, లుక్కా వెంకట పిచ్చయ్య, మండలి రామ్మోహన్రావు, మేడికొండ విజయ్, ఎలవర్తి చిన్న పాల్గొన్నారు

పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు



మచిలీపట్నంలో ప్రారంభిస్తున్న బండి రామకృష్ణ



గుడ్లవల్లేరులో ప్రారంభిస్తున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్లో ఇంచార్జ్ ఉచా చంటి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రానున్న వేసవిని పురస్కరించుకొని మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల జనసేన పార్టీ శ్రేణులు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారని బాటసారులకు ప్రయాణికులకు పాదచారులకు వేసవి నుండి దాహార్తిని తీర్చడానికి మజ్జిగ, మంచినీరు,శీతల పానీయాల పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, మణి బాబు, శాయన శివ,తోట భాస్కర్, ఉడుముల బుజ్జి ,మోకా రవి, లంకె శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,రాంజ్యోతి ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్ లోని కప ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి చలివేంద్రాన్ని గుడివాడ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం బాటచారులకు దాహం తీర్చడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, దాత ప్రసాదు, చాపరాల రాజా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : భీమేశ్వరాలయం ట్రస్టీ పొదిలి సత్యనారాయణను నాయీ బ్రాహ్మణ సంఘాలు నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం స్థానిక సత్యనారాయణపురంలో ఆయన స్వగృహం వద్ద సంఘీయులు బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరాలయం మెంబర్‌గా నియమితులైన పొదిలి సత్యనారాయణను దుశ్శాలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు డి.ఆర్.బి ప్రసాద్, చుండి బాబి, ద్రోణాదుల రామకష్ణ, చుండి మధు, చిత్తాబత్తుల సాంబశివరావు, చుండి మహేష్‌కుమార్, హరికష్ణ, చింతలూరు సత్యనారాయణ, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నగదు బకాయిలు విడుదల చేయాలి : రైతుసంఘం



సమావేశంలో పాల్గొన్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : ధాన్యం తోలిన రైతులకు నగదు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. బంటుమిల్లి మండలంలో గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు మలిశెట్టి శివ రాంప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ ధాన్యం రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే మీచౌంగ్ తుఫాను నష్టపరిహారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్నొక్కినప్పటికీ ఇప్పటికీ రైతులు ఖాతాలో పడలేదని అన్నారు. అలాగే 2020 సంవత్సరం ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వానకు బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో దాదాపు 4000 మంది రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటివరకు కూడా ఆ మొత్తం ఇవ్వలేదన్నారు. రైతులు, కవులు రైతులు ప్రస్తుతం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నారని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు. బంటుమిల్లి మండల రైతుసంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, పాశం సూరిబాబు, దూసనపూడి పరంధామయ్య, పుప్పాల వెంకటవిష్ణు, సమ్మెట నాంచారయ్య, మద్దూరి మహా లక్ష్మయ్య, దూసనపూడి శ్రీనివాసరావు, దూసనపూడి రమేష్ సుజ్ఞానం బాబు పాల్గొన్నారు.

మూడు వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :'బాపుల పాడు మండలం వీరవల్లి గ్రామంలో షిరిడిసాయిబాబా ఆలయ 24వ వార్షికోత్సవ పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తుల సమక్షంలో గణపతి పూజ, బాబావారికి సహస్రపుష్పార్చన, అభిషేకం పూజలు నిర్వహించారు.కూనపరాజు పర్వకు చెందిన అంజనేయ భజన సమాజం ఆధ్వర్యంలో షిరిడిసాయి గానామతం నిర్వహించి ప్రజలను భక్తిపారవశ్యంలో ఓలలాడించారు. తదనంతరం 3వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు కోడెబోయిన బాబి, రావి ఈశ్వర్, లంక బేబీసరోజిని, పద్మశ్రీ, మాచినేని బాలకష్ణ, తవ్వా ఆదిలక్ష్మి, సాయిచంద్ర, తదితరులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం లోని స్తానిక కోనేరు సెంటర్ వద్ద ఉన్న పెద్ద ముఠా కార్మికులను గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కలిసి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బొర్రా విఠల్, పట్టణ అధ్యక్షులు సలార్ దాదా, అర్బన్ బ్యాంకు చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చిన్నాపురంలో పర్యటన : మచిలీపట్నం మండలం గురువారం చిన్నాపురం గ్రామంలో వైకాపా అసెంబ్లీ అభ్యర్థి పేర్నికష్ణమూర్తి(కిట్టు)ఎంపి అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమం కావాలంటే అది వైయస్సార్ పార్టీ తోనే సాధ్యమని నవరత్నాలుతో జగన్మోహనరెడ్డి అందరికీ సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జంపాన సుబ్రహ్మణ్యం,జన్ను రాఘవరావు, తోట వాసు,వివిధ గ్రామాల సర్పంచులు, నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కళ్లజోళ్లు అందజేస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ, తదితరులు

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు, రైతులకు తానా ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు, రక్షణకిట్ల పంపిణీతో అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకష్ణ కొనియాడారు. బాపులపాడు మండలం రంగన్న గూడెంలో తానా కార్యదర్శి కసుకుర్తి రాజా దాతత్వంతో 10వ తేదీన నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించిన వారికి గురువారం కళ్లజోళ్లను పంపిణీ చేశారు. 80 మందికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేసి, ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రిలో 14మందికి ఉచిత శస్త్రచికిత్స నిమిత్తం వాహనంలో పంపించడం జరిగిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో తానా అందిస్తున్న సేవలను పలువురు. కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, ఆళ్ల గురవయ్య, కసుకుర్తి నాగభూషణం, పుసులూరి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : రాష్ట్రాభివద్ధితో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు టీడీపీ-జనసేన- బీజెపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి అన్నారు. గురువారం టీడీపీ టౌన్ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బాపులపాడులోని తారకరామా నగర్ ప్రాంతంలో గడపగడపకు శంఖారావం కార్యక్రమంలో బాగంగా ఇంటింటికీ టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వడ్డి నాగేశ్వరావు, అహ్మద్, బొమ్ములూరు సర్పంచ్ కాటూరు విజయభాస్కర్, మొవ్వ వెంకటేశ్వరావు, రాజులపాటి శ్రీను, యలమంచిలి నాగమణి, వడ్డిల్లి లక్ష్మి, యార్లగడ్డ సత్యనారాయణ, కొల్లి శ్రీను, కడవకొల్లు రాజేష్, తమిరి రమేష్ పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నుండి విజయవాడను కాపాడుకుందాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు



ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: భూకబ్జాదారులు, అవినీతిపరులైన నాయకుల నుండి విజయవాడ నగరాన్ని కాపాడుకోవడానికి సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న విజయవాడను మార్చుకుందామన్నారు. రాజకీయాలకతీతంగా నీతివంతమైన నాయకులను ఎన్నుకుందామన్నారు. 'మార్పు కోసం సిపిఎం' పాదయాత్ర, ఇంటింటి ప్రచారం గురువారం 30వ డివిజన్ రామకృష్ణాపురంలో జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా విజయవాడ నగరం పాలకుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అసమర్థత వల్ల అధోగతి పాలయ్యిందన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడి రాజధానిగా అమరావతి ప్రకటించినా విజయవాడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నగరానికి నిధులు సాధించడంలో టిడిపి, వైసిపి శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారన్నారు. మెట్రో రైలు ఊసే లేకుండా పోయిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థను వసూళ్ల కేంద్రంగా మార్చారన్నారు. స్వాతంత్ర సమరయోధుల భూములు మొదలుకొని ఇరిగేషన్, దేవాదాయ భూముల వరకు కబ్జాలు చేయడంలో నేతలు ఆరితేరారన్నారు. నగర ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. నగరానికి నిధులు రాకపోగా భారాలు మిగిలాయన్నారు. చెత్త పన్ను, ఇంటి పన్నుల పెంపు, నీటి మీటర్లు, విద్యుత్ ఛార్జీలు తదితర భారాలతో ప్రజలను కుంగదీశారన్నారు. గృహ నిర్మాణం, ఇళ్ల కేటాయింపులు, ఇళ్ల పట్టా రిజిస్ట్రేషన్లలో ఘోరంగా విఫలం చెందారన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయటం, పేదల కొరకు నిర్మించిన ఇళ్లను అడ్డం పెట్టుకొని కోట్లు గడించడంలో ఇరు పార్టీల నేతలు మునిగి తేలారన్నారు. పార్టీలకతీతంగా ప్రజల హక్కుల కోసం నికరంగా పోరాడుతున్న సిపిఎంను విజయవాడ సెంట్రల్ నుండి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు బోయి సత్యబాబు, కోట కళ్యాణ్, జి.వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ఆశా, షకీలా, నారాయణ, మురళి, శివ, సుందరామరాజు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ పోటీలకు కెబిఎన్ విద్యార్థి

ప్రజాశక్తి-వన్‌టౌన్: త్వరలో జరిగే అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీలకు తమ కళాశాల విద్యార్థి పి.భరత్‌కుమార్ హాజరుకానున్నట్లు కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు గురువారం తెలిపారు. ఏషియన్ యూనివర్శిటీస్ పవర్‌లిఫ్టింగ్ కప్ ఛాంపియన్‌షిప్ మే 5 నుంచి 11వ తేదీ వరకూ హాంకాంగ్‌లో జరగనున్నట్లు పేర్కొన్నారు. అందులో భారతదేశం తరపున భరత్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. దానికయ్యే ఖర్చు సుమారు రూ.1.50 లక్షల వ్యయాన్ని కళాశాల భరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని విద్యార్థి భరత్‌కుమార్‌కు గురువారం కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కే రామకృష్ణ, క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా



ప్రజాశక్తి-వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ లోని కుమ్మరి వీధి 3వ లైన్‌లో మంచినీరు సరిగ్గా రాక ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి ని తెలుసుకున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ గురువారం వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీరు సప్లై చేయించారు. అలాగే వాటర్ సప్లై అధికారులతో మాట్లాడి కుమ్మరి వీధుల్లో మంచి నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

రక్తదాన శిబిరం



ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లో ఎన్ఎస్-ఎస్ యూనిట్ విభాగ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శ్రీకాంత్‌రెడ్డి పర్యవేక్షణలో గురువారం విజయవాడ న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ పి.కళ్యాణి సహకారంతో కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరాయ సెమినార్ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని సుమారు వంద మంది విద్యార్థులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పతంజలి శాస్త్రి పాల్గొన్నారు.

రియల్‌మి నార్జో 5జి ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: తక్కువ కాంతిలో ఫోటోగ్రఫీ ప్రమాణాలతో సరికొత్తగా రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ డైరెక్టర్ రంజిత్ బాబు తెలిపారు. నగరంలోని రియల్ మి స్టోర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వినియోగదారుల అభిరుచుకుల అనుగుణంగా సరికొత్త టెక్నాలజీని జోడించి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందులో 50 ఎంబి కెమేరా, ఐఎం ఎక్స్ 890ను అమర్చారని దీనితో ఎక్కువ మందిని ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలిపారు. పూర్తిస్థాయి బ్యాటరీ ప్యాకప్‌తో పాటు అనేక రకాలైన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. రెండు స్టోరేజ్‌లలో లభ్యమవుతుందని 128 జిబి రూ.19,999, 256 జిబి రూ.21,999గా ధర నిర్ణయించారని అన్ని ఎలక్ట్రానిక్ షోరూమ్‌లతో పాటు ప్రత్యేకంగా రియల్‌మీ స్టోర్లలో కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

పిల్లల సంరక్షణపై అవగాహన



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పిల్లల సంరక్షణపై తల్లిదండ్రులకు అవగాహన అవసరమని ప్రముఖ పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ పి.వి.రామారావు అన్నారు. వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డే సందర్భంగా నగరంలోని ఆంధ్రా హాస్పటల్స్ ఆధ్వర్యంలో హాస్పటల్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్, ఐఎపి కృష్ణా జిల్లా యూనిట్ సంయుక్తంగా పిల్లల సంరక్షణపై అవగాహనా కార్యక్రమం గురువారం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ పి.వి. రామారావు పిల్లల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలు సమాజంలో కలసి జీవించుటకు ఏవిధంగా ఉండాలో తెలిపారు. అలాగే ఇంటి వద్ద చేయదగిన వ్యాయాలు ఫీజీయోథెరపీ, స్పీచ్ థెరపీ, పిల్లల యొక్క మానసిక ప్రవర్తనలను ఎలా గమనించాలో తెలియచేశారు. ఈకార్యక్రమంలో డాకటర్ మీనా, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సాయి దీపక్, పీడియాట్రిక్ న్యూరాలజిస్టు గాయత్రి, ప్రమోద, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-భవానీపురం : భవానీపురం పోలీసు కాలనీలో గురువారం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ఇఫ్తార్‌ను స్వీకరించారు. అనంతరం అక్కడ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, పార్టీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు నాహిద్, స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, అంతజుమన్ కార్యదర్శి బషీర్ పాల్గొన్నారు.

డిస్పోజబుల్ సిరంజీ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

డిస్పోజబుల్, ఆటోడైజబుల్ సిరంజీల తయారీలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన హిందుస్థాన్ సిరంజిస్ అండ్ మెడికల్ డివైజెస్ (హెచ్ఎండి) సంస్థ నగరంలోని ఓ హోటల్‌లో సురక్షితమైన సూదితో కూడిన డిస్పోజబుల్ సిరంజీలను విడుదల చేసినట్లు సంస్థ అధినేతలు రాజీవ్‌నాథ్, సోహైల్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. వైద్య పరికరాల తయారీలో తమ సంస్థ ముందుందని అన్నారు. ముఖ్యంగా హెల్త్‌కేర్ వర్కర్లకు అయ్యే గాయాలు, సంబంధిత ఖర్చులను తగ్గించడం ద్వారా డిస్పోజెక్ట్ వైద్య రంగంపై సానుకూల ప్రభావాన్ని తీసుకువస్తుందన్నారను. అయితే ప్రతి ఒక్కరికీ సురక్షితమైన సిరంజీలను అందించాలనే ఉద్దేశంతో నూతన టెక్నాలజీని జోడించి రూపొందించినట్లు తెలిపారు. ఇవి అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసే విధంగా చేస్తున్నామని తెలిపారు.

డాక్టర్ బషీర్‌కు అవార్డు



ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: వన్‌టౌన్‌లోని అయాన్ ఐ హాస్పటల్స్ అధినేత, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ బషీర్ అహ్మద్ మయూఖ్‌కు సర్జన్ ఆఫ్ ది డికేట్ అవార్డును ఇవ్వనున్నామని గీతా విజన్ ట్రస్టు నిర్వాహకులు ప్రకటించారు. గీతా విజన్ ట్రస్టు సంస్థ ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలను అందిస్తుందన్నారు. ఇందులో భాగంగానే 2024 ఉగాది పండుగ సందర్భంగా డాక్టర్ బషీర్ అహ్మద్‌ను సర్జన్‌ఆఫ్ ది డికేట్ అవార్డుతో ఘనంగా సత్కరించనుననట్లు తెలిపారు. ఏప్రియల్ 7వ ఏదీన గీతా విజన్ ట్రస్టు బిఆర్‌టిఎస్ రోడ్డులోని గాయత్రీ కళ్యాణమండపంలో జరిగే వేడుకలలో ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఈదశాబ్ద కాలంలో 35 వేలకుపైగా అధునాతన శుక్లాల శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి కంటి చూపు ప్రసాదించినందుకు డాక్టర్ బషీర్ అహ్మదన్ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

సరికొత్తగా పిజ్జా హట్ మెల్ట్స్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఎక్కువ మంది ఇష్టపడే పిజ్జా బ్రాండ్ పిజ్జా హట్ తమ బెస్ట్ సెల్లింగ్ మెల్ట్ షోరూమ్‌ను నగరంలో ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మెరిల్ పరేరా తెలిపారు. నగరంలోని పిజ్జా హట్ సెంటర్ నందు మెల్ట్స్ పిజ్జా కూడా ఉంటాయని తెలిపారు. మెల్ట్స్ అనేది ఒక విభిన్నమైన సౌకర్యవంతమైన సంతృప్తికరమైన బోజనం అన్నారు. ఇది వినియోగదారుల బిజీ శైలికి అనుగుణంగా ఎప్పుడైనా, ఎక్కడైనా తినడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఇందులో వెజ్ బార్జిక్యూ, చికెన్ బార్బిక్యూ, చీజీ చీజ్, చికెన్ చీజ్ వంటి వాటిలో దొరుకుతుందని తెలిపారు. అందుబాటు ధరల్లో లభ్యమవుతుందని తెలిపారు.

30న విజయవాడలో 'రన్ ఫర్ జీసస్'



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మువ్వల ప్రసాద్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఈస్టర్ (పాస్కా) పర్వదినం పురస్కరించుకుని నగరంలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ హెడ్స్ ఆధ్వర్యంలో వేలాది మంది క్రైస్తవులతో ఈనెల 30వ తేదీన ' రన్ ఫర్ జీసస్ ' (యేసు కోసం పరుగు) భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ తెలిపారు. గాయత్రినగర్‌లోని మరనాత టెంపుల్‌లో రన్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికోసం ప్రతి సంవత్సరం ఈరన్ ఫర్ జీసెఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరన్ 30వ తేదీ ఉదయం 5.30 గంటలకు బెంజిసర్కిల్ వద్ద గల పటమట సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి వద్ద నుండి ప్రారంభమవుతుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం బిషప్ మోస్ట్ రెవరెంట్ బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, చర్చ్, ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) బిషప్ మోస్ట్ జార్జ్ కొర్నెలియస్ తదితరులు జెండా ఊపి లాంఛనంగా ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. ర్యాలీ సిద్దార్థ పాలిక్లినిక్ రోడ్డు మీదుగా మథర్ థెరిస్సా సర్కిల్ గుండా గిరిపురం శిఖామణి సెంటర్ మీదుగా స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద గల సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చి ప్రాంగణానికి చేరుకుని అక్కడ ముగుస్తుందన్నారు. నగరంలోని క్రైస్తవులందరూ పెద్ద ఎత్తున పాల్గొని రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రెవరెంట్ ఫాదర్ అల్లూరి విశ్వప్రసాద్, రెవరెంట్ ఫాదర్ ప్రవీణ్ శీలం, ఎస్ఎ. జయకుమార్ తదితర క్రైస్తవ ప్రతినిధులు పాలొల్గన్నారు. ఇందుపల్లి కరుణానిధి, బందెల దయానంద్, విశ్వప్రసాద్, తూమాటి పాల్, జయకుమార్, బీరారాజు తదితరులు పాల్గొన్నారు.